మంటంరాలె. ఇయ్యద్దు.... కంఠ్లె కనుపాపల తీర్గ వానవ్వల కుక్కల్ దెం.... ఆళ్ళ పొలాలు సాది సవరచ్చెన జెయ్యాలె. దున్ని దోకి గుమ్మలు నింపినోళ్ళ ఆకట సావాల్నా! మనకు మంచి బూముండ పాపమేనాయే.... నేనెందుకు గీ దొంగ శాపలు బట్టి బతుకుత? నా బూమిల నేను బంగారం పండిచ్చుకుందు. గిదే సెర్వేనుక సీతమ్మ మిట్ట నీకెరికేనా? అట్టిశాపలు గాల్సుక తినేమొగమా, గదినాదే.... గదానికి మా ఎల్లికి కడుపుబోయినప్పుడు సెందురుగాడిచ్చిండు. ఆడెంత రాసుకున్నడో ఎవనికెరుక? అడ్డీకడ్డిగట్టి ఊడలాక్కున్నడు. అయిందా! ఆడికి తెల్లారిందా! ఆడికి సేతియికిలన్న సేసి బతుకుత మనుకుంటె తోడు గుంజుకున్నడు. వారీ శంకరీ ఇగ నాకడిపు మనలదా? నువ్వే సెప్పు....

గీ సంగపోల్లు మనూల్లెకచ్చినంక నాకైతె గుర్రానెక్కినంత ఖుషామతుగున్నది పిలడా, నువ్వు గపదాలినలే 'సుత్తిమనది-కత్తి మనది పారమనది- పలుగు మనది దొర యేంచెరో?'- కని బిడ్డా ఆందరొక్కటిగావాలె.... మనకు కడుపోటి కాలిపోయింది- కడుపు తిప్పలకు మనోల్లు ఆళ్ళ గులాంగిరి సేత్తరు మీ అయ్యనే సూడు ఊరంత ఊరుపట్టయితే డాసరోడు తాళ్ళపట్టన్నట్టు. ఆడు పెద్దొరికింద కుక్క బతుకు బతుకుతండు- మనిషి తాగకుంటె మంచోడె- కని ఆడు తాగకుంటె మనిషికాడు. అనికెర్కలేదా పెద్దొర సంగతి?.... అనియి బూములు గంగలగల్సి పోలేదా? మీ అవ్వమీన బామనోడు.... ఆడే.... నాలెముచ్చు పట్వారిగాడు సెయ్యేసిండని పెద్దొర కాళ్ళమీన బడ్డడు. గక్కన్నే ఆడు తప్పిపోయిండు.... పెద్దొర అంతకు పచ్చి లంగ.... కిందికుండ కిందుండంగనే మీని కుండ మీనుండంగనే నడిమి కుండ తప్పతీసెటోడు. నీ కెందుకు లేరా గియ్యన్ని ముచ్చట్లు! మేం సావు

